# ‘‘మా లోని వాడివే...’’

రాయేశం

"యేమైందొవాయీ, పెయ్యన్ని దెబ్బలేను" పోలీసు కామయ్యబావ వరుస వున్న యీరేశంతోటన్నడు.

"యేఁవున్నదోయ్‌! నీయక్క మొన్న ఆపాలిటెకినిక్కుకాడ అయినోన్ని కానోన్ని ఇంట్లోన్ని బైటోన్ని అనకుంట ఒకటే సంపుడుపెడ్తిరి మీపోలీసులు– గప్పుడేనేను దేవునిగుడికి పోతానవాయి– దేవుడేమోగాని దెబ్బలైతె పెయినిండ సందులేకుంట గొట్టిన్రు– యేదోయింత మందేయించుకొని సూద్దీసుకుంటామని ఇటచ్చిన" యంజియం దావకాన్ల అడిగిన పోలీసు కామయ్యకు సంగతంత చెప్పుకచ్చిండు యీరేశం.

"నువ్వోవ్పిచ్చోనివి– గీ గాంధావకాన్ల సూదిమందు కచ్చినవుగని వట్టిసిల్లేగాదు బా! మల్లమంచిగ లైనంత అక్కడుండంగ నువ్వేమొ ఇవుతల్నిల్చున్నవు–" పో–కా.

"అలైన్లన్ని తిర్గాల్నంటె నా వున్నపానం పుటుక్కుమంటది– చిట్టిరాసెకాడ డాక్టరు సూసెకాడలైన్ల పావుల పావులిచ్చి పోరగాండ్ల నిలబెట్న– ఇగ సూద్దీసుకోవాలె కొద్దిగ ముంగట పడెయ్యరాదునన్ను" యీ.

"మరి నాపావులేది?" నవ్వుకుంట తీస్కపోవుకుంట పో–కా.

"నీజాతిబుద్ది బోనిచ్చినవుగాదు– పా పా!" యీ.

సూద్దీసుకొని నల్సుకుంట బైటికచ్చిండు యీరేశం– "చాయన్న తాగిచ్చేదున్నదా లేదా!" పో–కా. అనంగనె– "సరెపా" అనుకుంట హోటల్లకు బొయింద్రు.

"పొద్దుగాల్లేత్తెనె నీయక్క! అదేంది– దొంగల్ దొంగలు వూర్లు బంచుకున్నట్టుగ– హోటల్లకెల్లి పున్యానికి దొబ్బితింటిరి– పల్లికాయ బండి, గారెలబండి కాన్నుంచి పండ్లదుకానాల్దాక? అహఁ గిన్నితీర్ల! యింక మర్శిపేయిన గ బస్సులదిగిన పోరగాండ్లు గూడ! యీ సంపాదనంతా యేంజేత్తానట్టు– మల్ల యింటికాడజూత్తె పోరగాండ్లకు వొక్కలంగిపేగు మంచిగలేదు– గవ్వే మసిపంత పేగులు– గవ్వేచిప్పలు" మంచి చెడ్డ అర్సుకుంట అన్నడు యీ.

"యేందో బా! యీనౌకరే గసోంటిది– దరిద్రపునౌకరి. బర్కత్‌లేదు– తాగుడుకు ఆటకే అయిపాయె– గక్కడమాత్రం మాఆటలాగయి– యెక్కువమాట్లాడ్తె బట్టలు యిడిశి తంతరు" నవ్విండు– టోపితీసి టేబిలుమీదపెట్టి ఓసారి చెయితోటి నెత్తినిదువ్విండు. మల్లజెప్పుకచ్చిండు "నౌకరిముచ్చెట కచ్చేటాల్లకు బా! శానబాదని పిస్తది– పొద్దుగాల పొద్దుగాల్నె యస్సైతోనితిట్లు "యేమైందిబే, నిన్నం[illegible]దు. ఇక్కడ

నీయవ్వమిండెడు జేత్తడనుకున్నవ నౌకరి, ఇంక తెల్లార్లేద్, గిప్పుడా బె డూటీకత్తె హైరమైంతైంది- ఆరండ్లుజాడు- బూసుకండ్లు పాశిమొకం, మొకం కడుగలేద్ బె, ఇప్పుడె పెండ్లాం పక్కలకెల్లి లేశత్తానవా?" నిజంగగూడ నేన్దాని మంచంకాన్నుచే పొయిన- అదిపెద్ద జెరంవచ్చి తల్లడిస్తాంది. పొల్లగాండ్లకు గిన్నన్ని నూకలుడకబెట్టి, దబదబ గిన్నెన్నినీల్లు మొకంమీద్జల్లుకొని యేగిర పడుకుంటనె పొయిన- అరెరెరె ఒకశేతిట్లు- నేనింక నోట్లెపంచిల్లు బొయ్యకుంట, ఆడికె పైపైపోతాందనిపుర్కనే పురికిన- అండ్లరాత్రిరిలి ఇంటికి బొయ్యేటాలకు అది పంటాలున్నది. పొలగాండ్లు తలో దిక్కు డొక్కలీడ్సకపొయ్ కూరపేగులోతె పడున్నరు. నాకంత చికాకనిపిచ్చి నేస్గూడ సప్పుడుజేకనెపన్న. పొద్దుగాల పోంగనె లిట్లాయె- "అఁ చలో లైన్కదో లైన్కదో" అనేటాల్లకు నాకుపానపంత సొదసొదలు పోవట్టింది. సరింగ నిలబడరాక పేయింది- యస్సైగాడొచ్చి "క్యాంబె, యేమి వూగుతన్నవ్ బోంగదానోలె, సక్కగ నిలబడ్" అన్నడు-" అని యింకేమొ చెప్పబోతాంటె యారేశం దాగిలాస అడపెట్టి తొడంత కొట్టుకుంట నవ్వుకుంట "నిజంగగూడ పోలీసోల్లంటె బోగందాన్తోటి సమానమె- యేందెల్వకున్న యెవ్వడెక్కువ మీటితె...." నవ్వాపుకుంట నవ్వువెల్లె అన్నడు.

"గంతె బా! నిజంగగూడ సూత్తాంటె మన్సుకు జీట్టబుట్టుకస్తంది- గానడుమ మీపక్క సుకుర్గాన్తోని అనుంటి- "అదిగాద్ బై! మొన్నగావూరి పొల్లగాన్ని దీస్కచ్చి గట్లకొట్టి సంపుతాండ్రు- వాడేం జేసిండు- అరె కూలివాయిగాల్లతోన్జేరిండు, కూటి కోసం కొట్లాడ్తాండ్రు నడుమ మనకేంది? మనం యిచ్చేటోల్లమా, తీస్కనేటోల్లమా దొరచ్చి కల్సిపోవుడేంది, పొల్లగాన్ని గట్లకాల్సుక తినుడేంది?" అని- యారేశం యిచ్చిన సిగిలేటు అంటుబెట్కొని ఓదమ్ముబీర్సి "అంటె వాడంటడుగద!" "తుత్తెరికి, నువ్గూడ ఆకలి గరీబి చెప్తానవ్! అరె దివానా! మనఅమ్మ చెప్పలేదుర, గీ ఆకలి కడుపులు యిశారించే, మనదేశంల ఆకలి కడుపులు లేకుంట జేసెయ్యిండ్రన్నది- గిది గూడ దెల్వద్నీకు- గరీబీ అటావో అంటె అర్తమేంది? గరీబెత్తం తీసేత్తె బొయె టాన్కి చెండా, నూకేత్తె బొయెటాన్కి గుండా- గిదెబై! గరీబోల్లను బూమ్మీద లేకుంటజేత్తె అయిపాయె" అన్నడు- నిజంగ బా! నవులాటగాదు- .గిసొంటి ముచ్చట్లు జరుగుతాంటె పెయ్యన్ని ముండ్లత్తయ్, గని యేంజెయ్యాలె" టోపీనితీసుకొని మల్లొక సారి దుమ్ము దులిపినట్టుగ దులిపి పెట్టుకున్నడుపోలీసు.

"యెట్లయిన మీ రాజ్జెమైపోయింది- అ పాలిటెకినిక్కు లోపలికిబోయి పొల గాల్లను బొట్టగాల్లను కొట్టుడేందో. పల్లాడ యునివర్సిటీల పెద్దపెద్ద సదువు[illegible]సదువు

# గ్రామీణ పేదల చైతన్యానికి పునాది 'భూమి' సమస్య

[చల్లపల్లి రాజా స్వాధీనంలోవున్న మూడువేల ఎకరాల భూమిని పంచదారమిల్లు పేరుతో పరిశ్రమలకు ఉపయోగ పడుతున్న భూమిగా చిత్రించి 'భూ సంస్కరణల' పరిమితిలోకి రాకుండా కాపాడవలసిందిగా ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారికి ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ రాసిన ఉత్తరాల ప్రస్తావన పత్రికల్లో చాల మందిని ఆకర్షించింది. భూస్వామ్య విధానము, పెట్టుబడిదారీ విధానమూ పెనవేసుకొని ప్రభుత్వాన్ని తమ కెట్లా కావలి కుక్కలుగా వాడుకుంటున్నాయో ఈ నిదర్శనం చాలు. సమస్యలన్నీ భూమి చుట్టే తిరుగుతున్నాయి కనుక పోరాటమూ భూమి కేంద్రంగా జరగాల్సిందేననే అవగాహన కోసం ఈ కింది సమాచారం.]

"ప్రజల మనిషి" నవలలో ప్రజాచైతన్యానికి భూమిసమస్య పునాదిగా ఎలా పనిచేసిందో వరవరరావుగారు 'సృజన' పత్రికలో తెలియపర్చిన అంశాలు చాలాబాగున్నాయి- భూమిసమస్య ప్రజల్ని ఎలా చైతన్యవంతుల్ని చేయగలదో ఇటీవలే నేను చూసిన ఒకగ్రామంలోని విషయాన్ని వివరిస్తాను.

దివితాలూకా అవనిగడ్డకు మూడుమైళ్ళ దూరంలో కృష్ణానదిపాయకు దక్షిణంగా 3 వందల జనాభాగల పడుగువారిపాలెం అనే గ్రామముంది. దీన్ని, ఇంకో రెండు చిన్న గ్రామాల్ని కలిపి దక్షిణ చిరువోలులంక అంటారు. గ్రామంలోని వారందరు పేదపల్లె కారులే (మత్స్య పారిశ్రామికులు) వారిగ్రామానికి, కృష్ణానదికి మధ్యనున్న 50 ఎకరాల లంకభూమిని బ్రిటిష్ ప్రభుత్వము వారిచ్చిన లీజుతో 37 సం॥ ములు సాగుచేసి అనుభవించారు. కాని ఈభూమితనదని వేలఎకరాల అధిపతిగావున్న చల్లపల్లి జమిందారు 1957లో బలవంతంగా పోలీసు రెవెన్యూ అధికారుల సహాయంతో ఆక్రమించుకున్నాడు. ప్రజలు మిలిటెంటుగానే కొంతకాలం పోరాడినా అనేక బలహీనతలవల్ల భూమిని నిల

---

కునేటోల్లు, మంచిగ మనదేశంల ఎలక్సన్లో ఎలెక్సన్లని పెజాసామ్యమని చెప్పినతీర్ల వాల్లు ఎలక్సెన్‌లు జరుపుతుంటాంటె గాదగూడ మేమేమని పోవుడేందో? ఇగమంచేది, చెడ్డేది? దర్మంజెప్పు దర్మరాజ అంటె దుడ్డెబర్రె నాదేనన్నట్లున్నది మీ పోలీసోల్లకత- యేమొ మొవదెక్కడబోతె నాకేంది- మల్లికిమెల్లి మెల్లికిమల్లిని బట్టేచ్చి యేందో యేందోజేత్తరు- అబ్బో మీపోలీసోల్లతోని పెట్టుకోవద్దుర దేవుడో" అనుకుంట లేసుకుంట "అదిసరెగాని మరి నీకొడుకేమొ గా ఎర్రజెండాలోల్లతోని ." అని అంటాంటె పో-కా. జెప్పన యీరేశంమూతికి చెయ్యి అడ్డంపెట్టిండు. దబదబ ముంగలచ్చి చాబిల్లుకటిండు. నమస్తంటె నమస్తె అనుకుంట చెరోదిక్కు పొయిన్రు.